## 24న జాబ్ మేళా

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఐదు కంపెనీలు ఎస్ఎంటీ, మెడిప్లస్, టీంలీస్, అపోలోఫార్మ, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్‌లు పాల్గొంటాయని పేర్కొన్నారు. 2023లో డిగ్రీ అయిపోయిన, 2024లో డిగ్రీ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీన రెస్యూమ్, ఫొటోలతో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్‌లో హాజరుకావాలని సూచించారు. వివరాలకు చైతన్య కృష్ణ 9885762227 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం అనిత ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ పోస్టు ఒకటి ఖాళీ ఉందని పేర్కొన్నారు. పీజీకి సంబంధించిన సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ వారికి 50 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆంగ్లంలో బోధించే వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ వరకు కళాశాలలో ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని పేర్కొన్నారు. ఈ నెల 27న ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో డెమో క్లాసు ఉంటుందని పేర్కొన్నారు.

## పల్లకీ ఊరేగింపు

బోథ్, జనవరి 20: నిర్మల్ జిల్లాలోని ముజ్గి గ్రామంలోని కొలువై ఉన్న మల్లన్న దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలను శనివారం బోథ్‌లో పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు విధులగుండా డోలు వాయిద్యాల నడుమ పల్లకీని ఊరేగింపుగా తీసుకెళ్లారు.

# పథకాలను వినియోగించుకోవాలి

ఇంద్రవెల్లి, జనవరి 20 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పేర్కొన్నారు. శనివారం రాత్రి మండలంలోని మర్కాగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మానానికి ఎమ్మెల్యే పాలొన్నారు. మర్కాగూడ గ్రామానికి చెందిన కొలాం ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో సన్మానించారు. గ్రామంలోని పలు రకాల సమస్యలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు చెందిన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నదని పేర్కొన్నారు. పథకాల మంజూరు కోసం ఎవరికీ పైసలు ఇవ్వవద్దని పేర్కొన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

# శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

■ ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ■ శాంతి కమిటీ సమావేశం

ఇచ్చోడ, జనవరి 20 : ఈ నెల 22న అయోధ్యలో జరుగనున్న శ్రీరామ విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో గ్రామంలో శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కార్యక్రమాలు జరుపుకోవాలని సూచించారు.సర్పంచ్ సునిత, ఎంపీపీ ప్రీతం రెడ్డి, ఎస్ఐ నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ →

# జాతరకు ఖాందేవ్ ఆలయం ముస్తాబు

నార్నూర్, జనవరి 20 : మండల కేంద్రంలో కొలువుదీరిన తొడసం వంశీయుల పుణ్యభూమి శ్రీశ్రీశ్రీ ఖాందేవ్ దేవస్థానంలో ఈ నెల 25వ తేదీన జాతర వైభవంగా ప్రారంభం కానుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఆరు(సగలు) గోత్రాలకు చెందిన తొడసం వంశస్తులు పాల్గొంటారు. 24వ తేదీన మాన్కాపూర్ మాసేమాల్ పేన్‌కు సంప్రదాయ పూజలు, 25వ తేదీన ఖాందేవ్ దేవస్థానానికి చేరుకుంటారు. రాత్రి 9గంటలకు మహాపూజతో జాతరను ప్రారంభిస్తారు. 26న 9గంటలకు ఆ వంశం ఆడపడుచు నువ్వుల తైలం సేవించే మహోత్సవం ఉంటుంది. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహిస్తారు. ఈ జాతర ఫిబ్రవరి 8వ తేదీ వరకు కొనసాగుతోందని ఆలయ నిర్వాహకుడు నాగోరావ్ తెలిపారు.

**విజయవంతం చేయాలి..**

తొడసం వంశస్తుల పుణ్యభూమి ఖాందేవ్ దేవస్థానంలో ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభించనున్న జాతరను విజయవంతం చేయాలని సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, ఆలయ కమిటీ నిర్వాహకుడు తొడసం నాగోరావ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో కమిటీ సభ్యులు ఖాందేవ్ జాతరకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25న మహాపూజ, 26న తొడసం వంశస్తుల ఆడపడుచు తైలం సేవించే మహోన్నత కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌తో పాటు ఉమ్మడి జిల్లాల్లోని తొడసం వంశస్తులతో పాటు ప్రముఖులు పాల్గొంటారన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కుస్తీ పోటీలు నిర్వహిస్తారని, ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మెస్రం రూప్‌దేవ్‌పటేల్, మెస్రం హన్మంత్‌రావ్, మడావి మాన్కు పటేల్, సహకార సంఘం చైర్మన్ సురేశ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు యుర్వేత రూప్‌దేవ్, ఉపసర్పంచ్ మహేందర్ పాల్గొన్నారు.

నార్నూర్ : పోస్టర్ విడుదల చేస్తున్న నార్నూర్ కమిటీ సభ్యులు

# 22న సెలవు ప్రకటించాలి

ఎదులాపురం, జనవరి 20 : అయోధ్యలోని రామాలయంలో ఈ నెల 22వ తేదీన శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించాలని పురోహితులు కోరారు. శనివారం కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం పట్టణంలోని శ్రీ గోపాలాకృష్ణ మఠంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిర ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా ఉదయం 11 గంటలకు నిర్వహించే యహాయజ్ఞం, హోమానికి ఆహ్వానించారు. ఇక్కడ పుప్పల సంతోష్ శర్మ, విలాస్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, నెమలికొండ సత్యనారాయణ శర్మ, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి మాధవ్, సుభాష్ ఉన్నారు.

**కలెక్టర్ అక్షింతల అందజేత**

విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్ రాజ్‌కు అక్షింతలు అందజేశారు. 22న సెలవు ప్రకటించాలని కోరారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బొండ్ల నారాయణ, బజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షుడు బండారి సంతోష్, దుర్గావాహిని రేఖ, రజిని, శృతి చౌదరి ఉన్నారు.

కలెక్టర్ రాహుల్ రాజ్‌కు వినతిపత్రం ఇస్తున్న పురోహితులు

## రేపు వ్యవసాయ మార్కెట్ యార్డుకు సెలవు

ఎదులాపురం, జనవరి 20 : ఈ నెల 22వ తేదీన అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉన్నందున సీసీఐ, ప్రైవేట్ వ్యాపారులు సూచనల మేరకు పత్తి కొనుగోళ్లు నిలిపి వేయాలని మార్కెట్ కార్యదర్శి మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 23న యథావిధిగా పత్తి కొను గోళ్లు సాగుతాయని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

**బోథ్‌లో..**

బోథ్, జనవరి 20 : బోథ్ మార్కెట్ పరిధిలోని పొచ్చర, నేరడిగొండ, సోనాల, బోథ్ సీసీఐ కేంద్రాల పరిధిలో ఈ నెల 22న పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి దేవన్న ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి యథావిధిగా కొనుగోలు జరుగుతాయని పేర్కొన్నారు. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## పరీక్ష ప్యాడ్లు పంపిణీ

బోథ్, జనవరి 20 : సోనాలలోని జడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు భగత్ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి నరేశ్, సభ్యులు బత్తుల రమేశ్, అమృతరావ్ పాటిల్, హరీశ్, విజయ్, దినేశ్, అనిల్, లక్ష్మణ్, అరవింద్, శివ, రాహుల్, దశరథ్, ప్రవీణ్, క్రాంతి పాల్గొన్నారు.

## ఆలయంలో శ్రమదానం

బోథ్, జనవరి 20 : మోదీ స్వచ్ఛ తీర్థ అభియాన్ కింద బోథ్‌లోని పంచముఖి హనుమాన్ ఆలయాన్ని భక్తులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్ల రాజు యాదవ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి పాలిక్ రమేశ్, బజరంగ్ దళ్ బోథ్ సమ్యోజక్ గంగాజీ నిఖిల్ పటేల్, సతీశ్, వడ్లకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తలంబ్రాల పంపిణీ

బోథ్, జనవరి 20 : పట్నాపూర్ గ్రామంలో అయోధ్య శ్రీరామ మందిరం ప్రారంభోత్సవంలో భాగంగా శనివారం గ్రామస్తులు ఇంటింటికీ తలంబ్రాలు పంపి ణీ చేశారు. గ్రామస్తులు, మహిళలు ఈ నెల 22న ప్రతి ఇంట్లో ఆలయం దగ్గర సామూహిక హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం నిర్వహించాలని కోరారు. సర్పంచ్ పంద్రం సుగుణ, పంద్రం శంకర్ పటేల్, ఆత్రం భీంరావ్, ఆత్రం దేవ్‌రావ్, తొడసం వినోద్, రాజు, మాజీ సర్పంచ్ గోపాల్, పూజారి సిడాం నారాయణ, మడావి శ్రీనివాస్, నాగోరావ్, సంతోష్, మున్నా పాల్గొన్నారు.

**నార్నూర్‌లో..**

నార్నూర్, జనవరి 20 : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అయోధ్య రాములోరి అక్షింతలు శనివారం ఖంపూర్, చిత్తగూడ, మరపగూడ గ్రామస్తులకు పంపిణీ చేశారు. అధ్యక్షుడు జ్ఞానోబాపుష్కర్, గజానంద్, గోవింద్, యశ్వంత్‌రావ్, ప్రకాశ్, గిర్ధర్ మహారాజ్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పదవీకాలం పెంచాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : 2020 మార్చి నుంచి 2022 వరకు కరోనా కాలం రెండు సంవత్సరాల తమ పదవీ కాలం వృథా అయిందని, పర్సన్ ఇన్‌చార్జిగా పదవీకాలం పెంచాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు శనివారం ఆదిలాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మి కాంత్‌కు వినతిపత్రం ఇచ్చారు. సర్పంచ్‌లు లక్ష్మణ్, భూమన్న, గంగారం, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : ఆదిలాబాద్ స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే సొసైటీ ప్రతినిధి వెంకన్న తండ్రి వర్ధంతి స్మారకార్థం రిమ్స్ దవాఖాన ఆవరణలో పేదలు, నిస్సాహాయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ ప్రతినిధులు కేమ శ్రీకాంత్, సురేశ్, సంతోశ్, రఫీ, కిరణ్, నసీర్, సాయి గౌడ్ పాల్గొన్నారు.

## దళిత విద్యార్థినికి సన్మానం

ఉట్నూర్, జనవరి 20 : ఉట్నూర్ పట్టణానికి చెందిన రవిరాకుల సామ్యూల్ కుమార్తె బ్యూలసామ్యూల్ దళిత యువతి పీహెచ్‌డీ పట్టా పొందిన సందర్భంగా దళిత శక్తి నాతరి రమేశ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సన్మానించారు. దళిత శక్తి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# పెండ్లికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న యూత్ సభ్యులు

ఇచ్చోడ, జనవరి 20 : మండలంలోని బాదిగూడ గ్రామానికి చెందిన యూత్ సభ్యులు సిడాం ప్రవీణ్‌కుమార్ పెండ్లికి యూత్ సభ్యులు రూ.లక్షా ఆర్థిక సహాయం అందజేశారు. యూత్ అధ్యక్షులు పెందుల అశోక్, ఉపాధ్యక్షులు సిడాం మధూకర్, చిక్రం తిరుపతి, సిడాం కైలాశ్, సిడాం సురేశ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సుశీల్ రెడ్డి

బోథ్, జనవరి 20 : మండలంలోని పట్నాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను శనివారం ఎంపీడీవో సుశీల్ రెడ్డి పరిశీలించారు. గోబార్ గ్యాస్ ప్లాంట్, పారిశుధ్య, ఉపాధి హామీ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ఉన్న కూలీలందరూ పనులకు వెళ్లేలా చూడాలని సూచించారు. ఎంపీడీవో వెంట సర్పంచ్ పంద్రం సుగుణ, జీపీ కార్యదర్శి మిథున్, స్వచ్ఛభారత్ మిషన్ ప్రతినిధి సంపత్ ఉన్నారు.

# రైల్వే సాధన కమిటీకి సీపీఎం మద్దతు

ఎదులాపురం, జనవరి 20 : ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వేలైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రైల్వేలైన్ సాధన కమిటీ చేస్తున్న దీక్షలకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహం సమీపంలో కొనసాగుతున్న రిలే దీక్షలకు సీపీఎం పార్టీ, ప్రజా సంఘాలు కలిసి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేయాడానికి అన్ని వసతులు ఉన్న పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా వెనుక వేయబడిందన్నారు. రైల్వేలైన్ మంజూరు చేస్తే రవాణా సౌకర్యంతో పాటు, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు. బీజేపీ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ ఉన్నారని రైల్వే లైన్ మంజూరు చేసి ప్రజల రుణం తీర్చుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజల వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లంక రాఘవులు, బండి దత్తాత్రి, సీఐటీయూ రాష్ట్ర నాయకులు సోమన్న, జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, గంగన్న, నవీన్, అగ్గిమల్ల స్వామి, సురేందర్, పొచ్చన్న, దేవీదాస్ పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు

## పాఠశాలల్లో ఆటల పోటీలు

ఇచ్చోడ, జనవరి 20 : ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. భక్తి పాటలపై రిహర్సల్స్ చేయించారు. సిరికొండ లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖోఖో పోటీలను కాంప్లెక్స్ హెచ్ఎం సునీల్ ప్రారంభించారు. పీటీ సీతా రాం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్ర కాంత్, కాంతయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ప్రశ్నా పత్రాల విడుదల

జైనథ్, జనవరి 20 : గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చేకుముఖి టాలెంట్ ప్రశ్నా పత్రాలను గూడ సర్పంచ్ నిమ్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. హెచ్ఎం కందుల గజేందర్ పాల్గొన్నారు.

# కొలాం ఆవాసాలలో వైద్య పరీక్షలు

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

భీంపూర్, జనవరి 20 : భీంపూర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది శనివారం మందపల్లి, జలకొరి తదితర కొలాం ఆవాసాల్లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులు, క్షయ తదితర పరీక్షలు చేశారు. పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి నిఖిల్‌రాజ్, హెచ్ ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్ వైజర్ గంగాధర్, సిబ్బంది ప్రవీణ, విష్ణు, సుజాత , రాందాస్ తదితరులున్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : ఫిబ్రవరి 16న తలపెబట్టిన దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వై సోమ్మన్న కోరారు. ఆదిలాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ్మె విజయవం తానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై సంఘం సభ్యులతో చర్చిం చారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపిక

తాంసి, జనవరి 20 : జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక మేళాలో తాంసి(బీ) ఉన్నత పాఠశాల విద్యార్థి జి కార్తీక్ తయారు చేసి ప్రదర్శించిన పరికరం రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో శ్రీకాంత్ తెలిపారు. సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్, ఉపాధ్యాయులు రాజన్న, పవన్, సంతోష్‌కుమార్, అమరేందర్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

## జంగుబాయికి ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : ఆదిలాబాద్ రూరల్ మండలం పందిరి లోద్ది గ్రామంలో పటేల్ ఏర్మ శేకు ఆధ్వర్యంలో జంగుబాయికి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలు నడుమ పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.

# అర్హులను ఓటరుగా నమోదు చేయించాలి..

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 :అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని అధికారులకు ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని కచ్‌కంటి, అనుకుంట గ్రామాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనకు అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. 18 ఏండ్లు నిండిన యువత, అలాగే మరణించిన, చిరునామా మార్పు వంటి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. దివ్యాంగులు, థర్డ్ జెండర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డాటా ఎంట్రీని పూర్తి చేయాలి

జైనథ్, జనవరి 20 : స్వయ సహాయ సంఘాల సభ్యుల ఆన్‌లైన్ డాటా ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఐకేపీ, ఏపీఎం భగవాండ్లు సూచించారు. శనివారం ఐకేపీ, వీవోఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీసీలు నాందేవ్, టీ శ్రీనివాస్ రెడ్డి, జీ గంగారాం, వీవోఏలు పాల్గొన్నారు.

# అయోధ్య తలంబ్రాల ఊరేగింపు

అయోధ్య బాల రాముడి తలంబ్రాల ఊరేగింపులో ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : అయోధ్య రామ జన్మభూమిలో జరుగుతున్న రాంలల్లా ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి భద్రాచలం నుంచి ముత్యాల తలంబ్రాలను హిందూ సమాజం ఆధ్వర్యంలో తీసుకెళ్తున్నారు. ఈ తలంబ్రాలు శనివారం ఆదిలాబాద్‌కు చేరుకున్నాయి. ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో ఊరేగిస్తూ గోపాల కృష్ణమఠం వద్దకు తీసుకెళ్లి పూజలు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 22వ తేదీన సెలవు ప్రకటించారని.. తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు.

# 22న బంద్ పాటించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 20 : ఈ నెల 22న అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆదిలాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, కిరాణ మార్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర చేపడుతున్నట్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమల్ కిశోర్ అగర్వాల్ తెలిపారు. శనివారం ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్తక, వ్యాపార సంఘాలు, వీధి వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి సహకరించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

CHANGE OF NAME
R.N.INO. TELMUL/2016/73158
HSE NO. 1051/2023-2025
I, N. VIJAYCHANDAR @ NAKKA VIJAY CHANDAR S/o. KANTHAIAH, B.A., B.P.E.d., Physical Education Trainee (PET), shall henceforth be known as NARADASU VIJAY CHANDAR RAO S/o. KANTHAIAH, for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistake.
Ramakrishnapur 28-12-2023
N. VIJAYCHANDAR @ NAKKA VIJAY CHANDAR

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677